# వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి సందర్భంగా అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్, సెప్టెంబర్ 28:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు ఏకాదశి సందర్భంగా ప్రతి శనివారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, సంతోషి కుమారి నేతృత్వంలో ఆలయ సేవకులు ఆర్థిక సహాయతో ఏకాదశి శనివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ చైర్మన్ దొడ్డి రమణ మాట్లాడుతూ రాబోయే అక్టోబర్ మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు గరుడాద్రి కొండపై దుర్గాదేవి శరన్నవరాత్రులు మహోత్సవంలో కడురమ్యముగా నిర్వహించడం జరుగుతుందని ఆలయములో ప్రత్యేక పూజలు జరిపించబడునని తెలియజేశారు ఈ ప్రత్యేక పూజలు పాల్గొనే భక్తులు ఆలయ కమిటీ వారికి సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఆలయ అర్చకులు ప్రదీప్ చంద్ర, తాతయ్య ఆచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమంలో నిర్వహించబడును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్తని అప్పల రెడ్డి, ఏ .అప్పారావు,ఏ. హనుమంతు,ఉషారాణి, హిమజ, భవాని,వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, సావిత్రమ్మ,నాగమణి, అరుణ, చిన్నమ్మలు, ఎం లక్ష్మి, పద్మావతి, కనక, మంగ, సంతోష్, బండారు వరలక్ష్మి, కే భవాని, కొవిరి జానకి, తదితరులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ



**గాజువాక: పెన్ పవర్,సెప్టెంబర్ 28:** 65 వార్డులో శ్రీ దుర్గ మాత దసర నవరాత్రులు ఉత్సవాలకు అంకురార్పణ గా రాట కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, గ్రామంలో పెద్దలు, దుర్గ మాల ధరించిన భవానీలు, చౌడువాడ చిన్న, సరగడం కృష్ణ, ఇల్లా శివ త్రినాథ్, పెంటకోట పవన్ కుమార్, అనిల్, ఎయిర్టెల్ శ్రీను, పళ్ళు రాంబాబు, గణేష్, శివాజీ, భాస్కర్ శివ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నవరాత్రుల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ కార్పొరేటర్ ఇమ్రాన్, తెలుగుదేశం సీనియర్ నాయకుడు గోమాడ వాసు, గాజువాక తెలుగు యువత నాయకులు, బలగం బాలు నాయుడు, గురు స్వాములు గూన శ్రీనివాసరావు , ఎన్నిటి కనకారావు 65, 66వ వార్డు నాయకులు పాల్గొన్నారు,

# సర్పంచ్ సిరిపురప ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారుల పెండింగ్ బకాయిల గుర్తింపు ప్రక్రియ.





**పరవాడ పెన్ పవర్ సెప్టెంబర్ 28:** తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో 2014 ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో మంజూరు చేసిన లబ్ధిదారులకు నిధులు విడుదల చేసి కొంత మేర బిల్లులు చెల్లించింది. గత ప్రభుత్వం ఆయా లబ్ధిదారులకు పెండింగ్ బకాయలు చెల్లించకపోవడంతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో పెండింగ్ బకాయిల లబ్దిదారులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందించే కార్యక్రమంలో భాగంగా శనివారం లబ్దిదారుల ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, బిజెపి నాయకులు కూండ్రపు సోము నాయుడు, వార్డు మెంబర్ గండి ఈశ్వరరావు, జనసేన నాయకులు కూండ్రపు చినబాబు, లాలం సన్యాసిరావు, పంచాయతీ సెక్రటరీ అచ్యుతరావు, హౌసింగ్ వర్క్ ఇన్స్ట్రక్టర్ రమణ, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బడి దేవరకొండ గ్రానైట్ లీజ్ తక్షణమే రద్దు చేయాలి... బుడితి అప్పలనాయుడు



- రాజకీయాలకతీతంగా అఖిలపక్షముతో ఉద్యమం
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 28:** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న బడిదేవరకొండలో విలువైన గ్రానైట్ ఉండడంతో దోచుకోవటానికి, కొండలను పిండి చేయటానికి, ప్రకృతి వనరులను నాశనంతో పాటు వ్యవసాయ ఆధారిత చెరువులలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి భవిష్య సమీపంలో ఎదురవుతుందని 20 గ్రామాలకు చెందిన గిరిజన, రైతులు తీవ్ర జీవన విధానానికి నష్టం జరిగే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో తక్షణమే గ్రానైట్ లీజ్ ను రద్దుచేసి ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శనివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక గిరిజనులతో కలసి బడిదేవర కొండను పరిశీలించారు. ఈ సందర్భంగా వెలగవలస గిరిజనులు తమ పోడు పట్టాలు ఉన్నప్పటికీ కొండపైన రెవెన్యూ అధికారులు గ్రానైట్ కి విలేజ్ కి ఇవ్వటం ఆశ్చర్యమేస్తుందని, కిందనేమో ఫారెస్ట్ భూములు, కొండపైన రెవెన్యూ భూములు అని చూపడం మరి ఇక్కడ స్థానిక అధికారులకే ఆ రహస్యం తెలియాలని, దీనిపై తక్షణమే మరోసారి సర్వే జరపాలని సంఘం డిమాండ్ చేస్తుంది.

బడిదేవరకొండ సెంటిమెంట్... 20 గ్రామల రైతాంగం వర్షాకాలంలో పంటలు సజావుగా పండాలని, పశుపక్షాదులు ఆరోగ్యాలతో ఉండాలని, ప్రతి సంవత్సరం అమ్మవారిని ఎంతో ఘనంగా వేడుకొంటారనే విషయం తీసుకోవాలని అప్పలనాయుడు తెలిపారు. గతంలో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు ఆ రోజు గిరిజన రైతాంగం ఆందోళన చేయగా ఎటువంటి కార్యకలాపాలు చేయని గ్రానైట్ వ్యాపారస్తులు మరల ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారం చేపట్టిన కొద్దికాలంలోనే ఈ విధమైన చర్యలు ఉండడం ఆశ్చర్యమేస్తుందని తెలిపారు.

ఇక్కడ కూటమి శాసనసభ్యులైనా విజయ్ చంద్ర చొరవ చూపి తక్షణమే గ్రానైట్ లీజ్ ను రద్దు చేయుటకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి చేస్తున్నది. ఆ మధ్య సీతానగరం మండలంలో ఉన్న అక్రమ క్వారీలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం తెలిసిన విషయమే. ఈ గ్రానైట్ వలన సుమారు పార్వతీపురం మండలంలో గల 20 గ్రామాలకు చెందిన వ్యవసాయ భూములకు సాగునీరు తోపాటు 12 గ్రామాల గిరిజనులకు పోడు పట్టాలు పొంది వ్యవసాయంతో, గిరిజన సాంప్రదాయాలతో జీవనం సాగించడానికి ఈ కొండ ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తున్నది. కొండ లీజ్ ను రద్దు చేయుటకు సాహసిద్ధమైన ప్రకృతి వనరులను కాపాడాలని స్థానిక సాగు సభ్యులను అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు.

గ్రానైట్ లీజ్ రద్దు విషయమై అఖిలపక్షాల తో కలసి ఉద్యమం తప్పదని తెలిపారు.

గ్రానైట్ కొండను పరిశీలించిన వారిలో సంఘం అధ్యక్షులు వెలమల సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య, తాడంగి పోలయ్య, కొండ గొర్రె చిన్నప్ప,భాస్కరరావు తదితర గిరిజన రైతులు పాల్గొన్నారు.

# ఏపీ దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులుగా ఎండి. రాజు.





**పరవాడ ( పెన్ పవర్) సెప్టెంబర్ 28:** దళిత జర్నలిస్టుల ఫోరం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా రియా ఫౌండేషన్ చైర్మన్, ఇన్నర్ వ్యూ తెలుగు దినపత్రిక ఎడిటర్ ఎండి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకులు %డ% చైర్మన్ కసిపోగుల జాన్, ప్రధాన కార్యదర్శి డేవిడ్, ఫోరం సభ్యులు కలిసి నియామక పత్రం అందజేశారు. అనంతరం ఎండి రాజు మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల సంక్షేమానికి, హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను దళిత జర్నలిస్టుల ఫోరం ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షులుగా నియమించినందుకు ఫోరం ప్రతినిధులకు, సభ్యులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# సాలూరులో సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్



**కలెక్టరేట్ పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 28:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి. ఎస్.పి.వి) ను సోమవారం సాలూరులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు.

ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రజలు తమ సమస్యలు స్వయంగా వచ్చి తెలపవచ్చుని ఆయన చెప్పారు. అధికారులు అందరూ సాలూరులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.ఎస్.పి.వి)కు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ప్రకృతి వ్యవసాయం...జీవనాధారం... రొంగలి శ్రీనివాస్

నాన్-పీపీసీఎన్ఎఫ్ గ్రామాలలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది





**మక్కువ పెన్ పవర్ సెప్టెంబర్ 28:** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో ఎన్ఎఫ్ఏలు రొంగలి శ్రీనివాసరావు, సీహెచ్. శారద ఆధ్వర్యంలో రసాయనక ఎరువులు పురుగు మందులు వాడుతున్న రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను, ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో రక రకాల వ్యాధులు వ్యాప్తి చెందడానికి ప్రధాన కారణం మనం తినే ఆహారమే కారణమని, అందుకే మనమంతా ప్రకృతి వ్యవసాయం చెయ్యాలని, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల గాలి, నీరు, భూమి, వాతావరణం కలుషితం కాకుండా ఉంటుందని, మన పిల్లలకు మంచి భూమిని, మంచి వాతావరణాన్ని, ఆహారంను అందించవచ్చున్నారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయమే మనకు జీవనాధారమని అన్నారు. పురుగులు, తెగుళ్లు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతుల సమక్షంలో జిల్లేడు ద్రావణం తయారు చేసి, దాని ఉపయోగాలు తెలియజేసారు. ఎటువంటి ఖర్చు లేకుండా అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. గ్రామంలో రైతులందరు ప్రకృతి వ్యవసాయంపై ఆశక్తి చూపి, ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జిలు ఉర్లక నాగార్జున, శ్రీధర్, ఐసీఆర్పీలు రెడ్డి సుందరరావు, దీసరి వెంకటరావు, సీదరపు పాపారావు, కొండతామర అప్పలరాజు, చింతాడ లక్ష్మణ, రైతులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయం విజిలెన్స్ అధికారిగా ఆచార్యులు ఎన్.చిట్టిబాబు



**ఏ.యూ. పెన్ పవర్ సెప్టెంబర్ 28:** ఆంధ్ర విశ్వవిద్యాలయం విజిలెన్స్ అధికారిగా కెమికల్ ఇంజినీరింగ్ ఆచార్యులు ఎన్.చిట్టిబాబు నియమితులు అయ్యారు . ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయ రావు నేడు సంబంధిత ఉత్తర్వులను ఆయన కార్యాలయంలో ఆచార్య ఎన్.చిట్టిబాబు కు అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు .

# చంద్రబాబు పాపాల ప్రక్షాళనలకు మేయర్ ప్రత్యేక పూజలు





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 28:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు అనాహుడని తన రాజకీయ ప్రయోజనాలకు తిరుమల వెంకటేశ్వర స్వామినే వాడుకొని లడ్డులో నెయ్యి కల్తీ జరిగిందని దృష్ట ప్రచారం చేస్తున్నారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. శనివారం మేయర్ దంపతులు ఆరిలోవ ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరంలో తిరుమల వెంకటేశ్వర స్వామి నెయ్యి లో కల్తీ జరిగిందన్న చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా పవిత్రత కొరకు వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు.

ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వందరోజుల పాలనలో ప్రజలకు ఏమీ చేయలేదని, దీనిని ప్రజలు వ్యతిరేకిస్తున్న తరుణంలో తమ చేతగానితనాన్ని వైయస్సార్సీపి పార్టీపై నెట్టేందుకు కల్తీ నెయ్యి వ్యవహారం తెరపైకి తెచ్చారని మేయర్ దంపతులు తెలిపారు.

# గునుపూడి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం.....



**నాతవరం పెన్ పవర్ (సెప్టెంబర్ 28):** మండలంలో గల గునుపూడి గ్రామంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నాతవరం మండలం గునుపూడి గ్రామం 73 వ బూత్ లో కూటమి ప్రభుత్వం 100 రోజుల చేసిన పనిని ప్రజలకు వివరించడానికి ఇంటింటికీ తిరిగి గోడ పత్రికలు అంటించారు .ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ టిడిపి సెక్రెటరీ కొండ్రు మరిడియ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి తీసుకున్న మంచి నిర్ణయాలు,డిఎస్సీ నోటిఫికేషన్,పింఛన్లు పెంపు,రైతులకు ధాన్యం బకాయిలు లేకుండా చేయడం,%జఋయిఎఋఋ% వరధబాధితులకు అండగా ఉండి వారిని కాపాడటం వారికి పునరావాసం కల్పించుటలో ముఖ్య భూమిక పోషించిన ముఖ్యమంత్రి,నీటిపారుదల శాఖ మంత్రి,విపత్తుల నియంత్రణ శాఖా మంత్రి లు చూపిన చొరవ ప్రజలను మూగ జీవాలను కాపాడిన తీరు అమోఘం,రాబోయే ధాపావళికి మహిళలకు వంటగ్యాస్ సిలెండర్ ఉచితంగా పంపిణీ కార్యక్రమం నిర్ణయాలు మన ప్రభుత్వం తీసుకుంది మన ప్రభుత్వం మంచి పెబుత్వం అని చెప్పకనే చెబుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం ఉపాధ్యక్షులు సబ్బవరపు దేవుడు,మాజీ సర్పంచ్ సుర్ల శ్వామినాయుడు, గారు,పోలుపర్తి సాయి,సుర్ల శ్రీను,టీడీపీ నాయకులు,టీడీపీ యూత్, సచివాలయం.సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకై లబ్ధిదారులకు అవగాహన.



● "మన ఇల్లు -మన గౌరవం" సమావేశంలో ఏఈ గోవింద్.






**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 28:** కొన్నేళ్లు గా గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసి అసంపూర్తి నిర్మాణ దశ లో ఉన్న ఇళ్ల ను వేగంగా పూర్తి చేసుకోవాలని మండల గృహ నిర్మాణశాఖ ఏ ఈ గోవింద్ అన్నారు. "మన ఇల్లు -మన గౌరవం "అవగాహన కార్యక్రమం లో భాగంగా మండలంలోని బుధరాళ్ల, యు. చీడిపాలెం సచివాలయం లో సర్పంచ్ దడాల రమేష్, సాగిన ముత్యాలమ్మ, వార్డు సభ్యులు సంజీవ్ ల ఆధ్వర్యంలో పలు గ్రామాల ఇళ్ల లబ్ధిదారులతో అవగాహనా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలపై గత ప్రభుత్వం లో నిర్మాణం చేసి వాటితో పాటు, ఎంజెఎస్ వై ఇతర పథకాలల్లో నిర్మాణం చేసి నేటికీ బిల్లులు రాక అసంపూర్తిగా ఉన్న ఇళ్ల ను వేగంగా పూర్తి చేసిన వారికీ పేమెంట్స్ తక్షణమే అందించనున్నట్టు ఏఈ గోవింద్ తెలిపారు.మండలం లో స్లాబ్ లేవిల్ లో ఉన్న 2,498 ఇళ్ల ను అక్టోబర్ నాటికి, పునాదులు, లింటల్ లేవిల్ లో ఉన్న ఇళ్లను మర్చి లోగా పూర్తి చేస్తేనే బిల్లులు మంజూరు చేస్తారని లేని వారికీ ఎట్టిపరిస్థితిలో పేమెంట్ రాదని లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహనా సమావేశం లో తెలిపారు. అలాగే యూ. చీడిపాలెం, మతంభీమవరం లలో మన ఇల్లు -మన గౌరవం సమావేశం సర్పంచ్ దడేలా రమేష్, హౌసింగ్ అధికారులతో నిర్వహించి ఆయా ప్రాంతం లో ఉన్న లబ్ధిదారులకు తెలియజేసారు.ఈ సమావేశం లో హౌసింగ్ డిఈఓ దినేష్, పంచాయితీ కార్యదర్శి రవీంద్ర, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మనాభం, మహిళా పోలీస్ జ్యోతి, మాజీ సర్పంచ్ పల్లాల అబ్బాయి రెడ్డి, వీరారెడ్డి, నెంబర్లు కొండబాబు, చంద్రరావు, పలు గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు. కాగా కొమ్మిక సచివాలయ పరిధిలో పంచాయతీ కార్యదర్శి ఆర్పి నాయుడు ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకట్ వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నగేష్, జగదీష్, ఈశ్వర్ ,కన్యాకుమారి, హేమ, కూటమి నేతలు రాంబాబు, గాలి చిన్నారావు, మాతే గణేష్, బొందుల రమేష్, దేవత, వరలక్ష్మి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పంచాయితీల అభివృద్ధికి ఎన్డీఏకూటమి ప్రభుత్వం కృషి


తమ్ముంగుల పంచాయితీ గ్రామసభలో మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు.



**చింతపల్లిసెప్టెంబర్ 28 పెన్ పవర్ :-** చింతపల్లి మండలంలో గల తమ్మింగుల పంచాయతీ సచివాలయం డిఎ వంతల ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వంతల బుజ్జిబాబు మాట్లాడుతూ రాబోయే భవిష్యత్తు తరాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఇదేవిధంగా పీఎం జన్మన్ ద్వారా వచ్చిన ఇల్లులను ఆదివాసి గిరిజన మన్య ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివాసి గిరిజన గ్రామాలు అనేక రంగాలలో ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, వాటిని అభివృద్ధి పరిచే విధంగానే ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి వసతి, చెరువుల అభివృద్ధి, చెత్త నుండి సంపదన కేంద్రాల వినియోగంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధులను పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. అధికారులు కూడా వైసిపి ప్రభుత్వంలో బాధ్యతారాహిత్యంగా పనిచేశారని ఆరోపించారు. సర్పంచ్ లను వైసీపీ ప్రభుత్వం ఉత్సవ విగ్రహాల్లా మార్చిందని, అయితే కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రణాళికాబద్ధంగా పనులను ప్రాధాన్యత కార్యక్రమంలో చేపడుతున్నారని అన్నారు. ప్రతి పనిని ప్రజల సమక్షంలో పనులకు గ్రామ తీర్మానాలు చేసి అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి జరగడం సంతోషకరమని చింతపల్లి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, గ్రామ కమిటీ మెంబర్స్, వంతల సందేశ్, కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాజాంగిలో స్వాతంత్రసమరయోధులమ్యూజియం నిర్మాణం పనులు వేగవంతం చేయండి

● గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. కన్నబాబు





**చింతపల్లి సెప్టెంబర్ 28పెన్ పవర్ :-**స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. కన్నబాబు ఆదేశించారు. శనివారం ఏజెన్సీలో పర్యటించిన ఆయన తాజంగి స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులు పరిశీలించారు. నిర్మాణం పనుల్లో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని స్పష్టం చేశారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణం ప్రోగ్రెస్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్, సహాయ ప్రాజెక్టు అధికారి విఎస్ ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డివిఆర్ ఎం రాజు, డి ఈ చాణక్య, ఏఈ యాద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 పోస్టర్ ఆవిష్కరణ...!

● మండల కార్యదర్శి తోట దొరబాబు, కుటమి నేతలు పోస్టర్ ఆవిష్కరణ

**కొయ్యూరు పెన్ పవర్ సెప్టెంబర్28:** మండలంలోని కొయ్యూరు గ్రామంలో స్వర్ణాంధ్ర 2047 పోస్టర్ని శనివారం కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు. సర్పంచ్ మాకడ బాలరాజు. బిజెపి నేత మేడిబోయిన చక్ర రావు. ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ...
ప్రజల సంక్షేమ అవసరాల తీర్చడం అలాగే రాష్ట్ర అభివృద్ధినీ సరైన గాడిలో పెట్టడానికి యువతను తీర్చి దిద్దడంతో పాటు విద్య ఆరోగ్యంతో పాటు బంగారు స్వర్ణాంధ్రప్రదేశ్ గా సాధించేలా చేయడమే దీనికి ప్రధాన లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర- 2047 సాధించడమే లక్ష్యంగా కూటమి నాయకులు కోరుచున్నారు ఈ కార్యక్రమంలో
పంచాయతీ కార్యదర్శి నాయుడు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వజ్రపు వెంకటరమణ ముట్టడం వీరయ్య దొర తదితరులు పాల్గొన్నారు



# చంద్రబాబు తిరుపతి ప్రతిష్ఠను దిగజారుస్తున్నారు






## -మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 28) :**తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆ భగవంతుడు మంచిబుద్ధి ప్రసాదించాలని నర్సీపట్నం వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. నర్సీపట్నం మున్సిపాలిటీలో వైసీపీ నాయకులతో కలిసి ఉమాశంకర్ గణేష్ శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త తాటికొండ బ్రహ్మలింగస్వామి, ఉమాశంకర్ గణేష్ కు స్వాగతం పలికారు. వైసిపి సీనియర్ నాయకులు రుత్తల ఎర్రాపాత్రుడు, చింతకాయల సన్యాసిపాత్రుడులతో కలిసి గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుపతి లడ్డు తయారీలో వినియోగిస్తున్న నెయ్యి కల్తీ అయిందనే అంశాన్ని చంద్రబాబు రాజకీయంగా వాడుకుంటున్నారని విమర్శించారు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయాలలో తిరుపతి ఒకటని, తిరుపతిలో లడ్డూకు అత్యంత ప్రాముఖ్యత ఉందని, అలాంటి మహా ప్రసాదాన్ని అప్రతిష్ట పాలు చేయడం ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి తగదని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మహా ప్రసాదంలో తయారీకి ఉపయోగించే నెయ్యిలో, జంతువుల కొవ్వు కలపడం జరిగిందని ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రకటన చేసిన వెంటనే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీడియా ముందుకు వచ్చి అటువంటి కల్తీ ఎక్కడా జరగలేదని, అసత్య ప్రచారాలు చేయవద్దని వివరించినప్పటికీ, ప్రజల మధ్యలో మతవిద్వేషాలు రెచ్చగొట్టేందుకు ఈ అంశాన్ని వాడుకుంటున్నారని అన్నారు. మహా ప్రసాదం కల్తీ జరిగిందనే అంశాన్ని విస్తృత ప్రచారం చేసి, తిరుపతి ప్రతిష్టను దిగజార్చే విధంగా చంద్రబాబు ప్రవర్తిస్తున్నారని, అతనిపై కోపం ప్రజలపై చూపించవద్దని, ఆ వెంకటేశ్వర స్వామిని కోరుకునేందుకు జగన్మోహన్ రెడ్డి తిరుపతి వెళ్ళేందుకు ప్రయత్నించగా, అతనిని అడ్డుకోవడం దారుణం అన్నారు. జగన్మోహన్ రెడ్డి తిరుపతి ప్రయాణం సందర్భంగా అల్లర్లు, అరాచకాలు సృష్టించేందుకు కుట్రపన్నారని, అందుకే ఆయన తిరుపతి ప్రయాణం వాయిదా వేసుకున్నారని అన్నారు. మహా ప్రసాదంలో నెయ్యి కల్తీ జరిగిందనే విషయాన్ని ప్రజలు పెద్దగా విశ్వసించకపోవడంతో, ప్రజల దృష్టి మరల్చేందుకు డిక్లరేషన్ అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చారన్నారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేస్తున్న చంద్రబాబుకు మంచిబుద్ధి ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ జడ్పిటిసి సుర్ల గిరిబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏకా శివప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు మిగతా మండలాల నాయకులు పాల్గొన్నారు.

# రామాలయం లో పూజలు జరిపిన వైసీపీ నాయకులు.





**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 28:**
తిరుపతిపవిత్రతను, ప్రసాదాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయం కోసం అపవిత్రం చేశారని ఆరోపిస్తూ ఈ పాపాన్ని పక్షాళన జరగాలని కోరుతూ శనివారం కొయ్యూరు మండలం వైసీపీ నాయకులు చిట్టింపాడు, గోకవరం, కనక దుర్గతల్లి,పలు దేవాలయాల్లో జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు సూరిబాబు, జడ్పీటీసి నూకరాజు, ఎంపీటీసీ అప్పారావు, మండల వైస్ ఎంపీపీ వెంకటరమణ, కన్వీనర్ సుధాకర్, బూట్ కన్వీనర్ పొట్టిక పోతురాజు, సీనియర్ నాయకులు గాడి సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీటిడి పేరు ప్రఖ్యతాలను, లడ్డు పవిత్రతను, చంద్రబాబు అపవిత్రం చేశారని, రాజకీయ దురబుద్దితో ఆయన అబద్దాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. మాజీ సిఎం అనేకసార్లు పట్టు వస్త్రాలు సమర్పిస్తే ఆయనను డిక్లరేషన్ అడిగి రాజకీయం చేయటం బాధాకరం అని వారంతా అన్నారు. ఈ దేవాలయాల్లో పూజలు చేసిన వారిలో సర్పంచ్ సెగ్గే సూరిబాబు, గాడి అచ్చిరాజులు, చిన్ని, రావణమ్మ, పెట్ల గాంధీ, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి షటల్ బాట్మింటన్ కు గురుకుల విద్యార్థి ఎంపిక.

ప్రిన్సిపాల్ మోహన్ రావు వెల్లడి.




**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 28:.**
అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గ జిల్లా స్థాయి షేటల్ బ్యాట్మెంటెన్ ఎంపిక లో కొయ్యూరు ఏపిఆర్ పాఠశాల విద్యార్థి జె.మోహిత్ ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ టి వి ఎం.మోహన్ రావు ఒక ప్రకటన లో తెలిపారు.ఈ నెల 27 న నియోజకవర్గం స్థాయి క్రీడాకారులు ఎంపిక ఐటీడీఏ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలకు గిరిజన విద్యార్థులు పాల్గొన్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా జరిపిన ఈ ఎంపిక లో గురుకుల పాఠశాల నుంచి 5గురు విద్యార్థులు పాడేరు లో జరిగిన ఎంపిక లో పాల్గొనగా, వివిధ క్రీడలకు ఒకే ఒక విద్యార్థి ఎంపికైనట్టు ఆయన తెలిపారు. వీటిలో షటల్ బ్యాట్మింటేన్ పోటిల్లో 9వ తరగతి చదివే మోహిత్ అనే విద్యార్థి జిల్లా స్థాయిలో ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ టి వి ఎం మోహన్ రావు తెలియజేసారు.పాఠశాల నుంచి ఎంపికైన విద్యార్థిని పి డి శివాజీ, పిఈటి లక్ష్మణరావు, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

# సెప్టెంబరు 30 లోగా ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించండి

జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాస్

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ సెప్టెంబర్ 28:** 2024-25 మొదటి అర్థ సంవత్సరంనకు గానూ జీవీఎంసీ కి చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను సెప్టెంబర్ 30వ తేదీలోగా చెల్లించాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాస్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో గల ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపు దారులు 2024-25 మొదటి అర్థ సంవత్సరమునకు చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను సెప్టెంబర్ 30 తేదీలోగా చెల్లించాలని డిసిఆర్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. అలాగే ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులతో పాటు, నీటి చార్జీలను కూడా సకాలంలో చెల్లించి మహా విశాఖ నగర పాలక సంస్థ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆయన కోరారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల బకాయలు, నీటి చార్జీల బకాయిలను బకాయిదారులు వెంటనే చెల్లించి చట్ట ప్రకారం జీవీఎంసీ తీసుకొను చర్యలను నివారింపు చేసుకొనవలసినదిగా డిసిఆర్ తెలిపారు. ఆస్తి,ఖాళీ స్థలాల పన్నుదారులు సకాలంలో పన్నులను చెల్లించని యెడల వడ్డీ భారానికి గురి కాగలరని ఆయన సూచించారు.

## లక్ష్మీపురం లో "మన ఇల్లు - మన గౌరవం"

**2016- 2019 ఎన్టీఆర్, పీఎంఎవై ఇళ్ల నిర్మాణ నిధులు విడుదలకు ప్రభుత్వం అంగీకారం.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 28.**మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ కేంద్రంలో "మన ఇల్లు–మన గౌరవం" చైతన్య గ్రామసభ విజయవంతంగా జరిగినట్లు పంచాయితీ సర్పంచ్ కొర్రా త్రినాధ్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో సర్పంచ్ త్రినాధ్ మాట్లాడుతూ 2016–2019 సంవత్సరంలోఎన్టీఆర్, పీఎంఎవై నిర్మించిన ఇల్లులకు బిల్లులు విడుదలకు ప్రభుత్వం ఒప్పుకొందని అందుకు లబ్ధిదారులు 2025 మర్చి నాటికీ ఇల్లులు పూర్తి చేయాలనీ పిలుపునిచ్చారు. అలాగే పీఎం జన్ మన్ ద్వారా పీవీటిజీ కుటుంబాలకు 300 ఇల్లులు మంజూరు అయిందని ప్రభుత్వ శరతులు అనుగుణంగా నాణ్యతతో ఇల్లులు లబ్ధిదారులు నిర్మించుకోవాలని తద్వారా ఇల్లు సమస్య తీరుతుందని తెలిపారు. అనంతరం కార్యదర్శి బి.ప్రశాంత్, ఇంజనిరింగ్ అసిస్టెంట్ శిరీష మాట్లాడుతూజియో ట్యాగ్ చేసిన స్థలంలోనే ఇల్లు నిర్మించుకోవాలని తొందరగా నిర్మించుకొంటే బిల్లులు వెంటనే మంజూరు జరుగుతుందనివారు తెలిపారు. ఆలాగే వీఆర్పి దసుధ మాట్లాడుతూ ఉపాధి హామీ నుండి ఇల్లు నిర్మాణం కోసం 100 రోజులు పని దినాలు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు ఆమె తెలియజేశారు. సచివాలయ సిబ్బంది,గిరిజ రాణి,మాధవి గీర్వాణి లక్ష్మి,వెలుగు వీఓఏ సోనియ,రమేష్ వైసీపీ నేత సాధురం వార్డు సభ్యులు హరి అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లడ్డు ప్రసాదం వివాదం రాజకీయ కుట్ర

- తిరుమల పవిత్రతను కాపాడేందుకే ప్రత్యేక పూజలు.
- ఎంపిపి అరిసెల సీతమ్మ, మండల వైసిపి అధ్యక్షుడు పాంగి పద్మారావు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్ సెప్టెంబర్ 28.**తిరుమల లడ్డు ప్రసాద వివాదం రాజకీయ కుట్రలో భాగమేనని ముంచంగిపుట్టు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు, తిరుమల పవిత్రతను కాపాడేందుకు శనివారం అల్లూరి జిల్లా ముంచంగిపుట్ మండల కేంద్రంలో గల దుర్గామాత ఆలయంలో మండల వైసీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు మీడియాతో మాట్లాడుతూ.. మహా పుణ్యక్షేత్రం తిరుమల లడ్డు ప్రసాదాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిందారోపణ చేయడం తగదని అన్నారు. మహా ప్రసాద లడ్డు వివాదం ఇదొక రాజకీయ కుట్రగాని భావిస్తున్నామని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అనవసరమైన నిందలు మోపడం మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు కృషి చేయాలని అన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పినవన్నీ అబద్ధాలు అని ఒక్కొక్కటిగా రుజువు అవుతున్నాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసిపి నేతలు జె వి వి ఎన్ మూర్తి, సన్యాసిరావు, తిరుపతి, నాని బాబు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యాటక మంత్రిని కలిసిన ఉమ్మడి విశాఖజిల్లా జనసేన నాయకులు



**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 28) :** ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన కార్యదర్శి పంచాడ హరినాథ్, సంయుక్త కార్యదర్శి అల్లాడ సురేష్ శుక్రవారం పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లోని పలు పర్యాటక స్థలాల అభివృద్ధిపై విజ్ఞప్తి చేశారు. లంబసింగి పర్యాటక ప్రాంతం కనుక దాని అభివృద్ధికి పెద్దపేట వెయ్యాలని, లంబసింగి నర్సీపట్నంకు అతి సమీపంలో ఉండడంతో నర్సీపట్నంలో టూరిస్ట్ గెస్ట్ హౌస్ నిర్మాణం, బలిఘట్టం శివాలయం ఆవరణలో పార్క్ ఏర్పాటు, పెద్ద చెరువు లో బోటు షికారు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏజెన్సీ ముఖద్వారంగా ఉన్న నర్సీపట్నంను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు పంచాడ హరినాథ్ మరియు అల్లాడ సురేష్ తెలిపారు.

# అపోలో హాస్పిటల్ వరల్డ్ హార్ట్ డే ఆర్కే బీచ్ లో "హార్ట్ వాక్"






- మూడు సూత్రాలతో "హృదయం" పదిలం
- వ్యాయామం మిత భోజనం
- ఏడుగంటల నిద్ర అవసరం
- ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ బారువా

**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 28:** సెప్టెంబర్ 29 వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆర్కే బీచ్ తీరంలో "హార్డ్ వాక్"నిర్వహించారు. ముందుగా కాళీ మాత టెంపుల్ ఎదురుగా నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సంఘాల వాకర్స్ అసోసియేషన్ అపోలో హాస్పిటల్ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొని చేశారు అనంతరం ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ బారువ ప్రపంచ వాళ్లు హార్ట్ డే సందర్భంగా"హార్డ్ వాక్"ను నిర్వహించారు వాక్కులు జెండా ఊపి ప్రారంభించారు.

ముందుగా ఫ్రీడం ఫ్రమ్ హార్ట్ డిసీజెస్ పేరున కార్డియాక్ ఐదు రకాల పరీక్షలను స్క్రీనింగ్ ప్యాకేజ్ 999 రూపాయలకు అక్టోబర్ 21 వరకు ఆరిలోవ అపోలో నగర పరిధిలో హాస్పిటల్స్ లో ఈ సేవలు అందిస్తున్నట్లు తెలియజేసే బ్రోచర్లు రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బరువా.మాట్లాడుతూ ప్రతి మనిషి గుండెకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రతినిత్యం తీసుకునే ఆహార నియమావళిని శారీరిక వ్యాయాయం 7 గంటల సుఖమైన నిద్ర అవసరం అని,వంట నూనె, ఉప్పు లో విషయములో ఖచ్చితమైన జాగ్రత్తలు పాటించాలని మిత ఆహారం లొ తేలికపాటి పదార్థాలు తీసుకోవాలని,

ప్రతిరోజు గంట వ్యాయాయం తప్పనిసరి అని డాక్టర్లను సంప్రదించి డాక్టర్లు సలహా మేరకు సూచనలు పాటించాలని మానసిక ఒత్తిడిలకు లోను కాకుండా జీవనశైలిలో మార్పులు అవసరమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి వరల్డ్ హార్ట్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. ఆర్కే బీచ్ ఖాళీ మాత టెంపుల్ నుండి వైఎన్సి వరకు జరిగిన"హార్ట్ వాక్"బీచ్ వర్కర్స్,అపోలో హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ చక్రధర్.డాక్టర్ శశాంక్ చుండూరి.డాక్టర్ రవికాంత్. డాక్టర్ అనురాధ. హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివ దత్ 20 కిలో మీటర్ల పాదయాత్ర








- సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు తోట నగేష్ టిడిపి మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు
- డిప్యూటీ సీఎం పవన్ దీక్షకు మద్దతుగా

**పాయకరావుపేట పెన్ పవర్ సెప్టెంబర్ 29 :**తిరుమలలో లడ్డు పవిత్రతను కాపాడేందుకు ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా పాయకరావుపేటలో పాండురంగ దేవస్థానం నుండి ఉప్మాక వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు సుమారు 20 కిలోమీటర్ల పాదయాత్రను జనసేన రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై డైరెక్టర్ బోడపాటి శివ దత్ చేపట్టారు. ఈ మేరకు పాండురంగడు కి ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ తోట నగేష్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబులు సంఘీభావం తెలిపి శివ దత్తతను సాల్వతో సన్మానించి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నాయకులు తిరుమలలో లడ్డును అపవిత్రం చేశారని చేసినవారిని తక్షణమే శిక్షించాలని అన్నారు. తద్వారా మన మతాన్ని ప్రేమించు ఇతర మతాలను గౌరవించు అనే నినాదం చేస్తూ పాదయాత్రను ముందుకు సాగించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ లో పర్యాటకులను రక్షించిన లైఫ్ గార్డులు





**విశాఖ సిటి పెన్ పవర్ సెప్టెంబర్ 28 :** విశాఖపట్నం ఆర్కే బీచ్ లో మునిగిపోతున్న ఇద్దరు పర్యాటకులను జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురు స్నేహితులు శనివారం నగరంలో ఆర్కే బీచ్ లో సరదాగా గడిపేందుకు వచ్చారని, వారిలో ఇద్దరు స్నేహితులు పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సోమ్మూరి రంగారావు (21 సం.), చిత్తూరు జిల్లాకు చెందిన కొంపిలి చైతన్య (21సం.) రిప్ కరెంటు లో పడి బీచ్ లోపలికి వెళ్ళిపోతూ మునిగిపోతున్న వారిని నగరంలో బీచ్ ప్రాంతాల్లో నిత్యం నిఘాలో ఉంటున్న జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ ఎం.ధనరాజు ,ఎం.నవీన్ లు గమనించి వారిని రక్షించి బయటకి తీసుకువచ్చి మిగిలిన స్నేహితులకు అప్పగించగా పోలీసులు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరిగినద ని అదనపు కమిషనర్ తెలిపారు.విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, పర్యాట కులు, విహార యాత్రికులు, నగర ప్రజలు విశాఖ సముద్రతీరాలను, అందాలను తిలకిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించాలన్నారు, అంతే కాకుండా సముద్రంలో స్నానాలకు వెళ్లి ప్రమాదాలకు గురికాకూడదని , సముద్ర తీరాలలో జీవీఎంసీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ సందర్శకులు బీచ్ లలో స్నానానికి దిగి లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని, ఎవరూ కూడా సముద్ర తీర ప్రాంతం వెంబడి బీచ్ లలో స్నానాలకు వెళ్ళి తమ ప్రాణాలకు అపాయం కలిగించుకోరాదని అదనపు కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## వరద బాధితులకు ఏ.యూ. అనుబంధ కళాశాలల విరాళం





**ఏ.యూ.పెన్ పవర్ సెప్టెంబర్ 28:**రాష్ట్రం లో ఇటీవల సంభవించిన వరదల నేపథ్యంలో అక్కడి వారిని ఆదుకునేందుకు తమ వంతు భాద్యతగా ఆంధ్ర విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాలలు ముందుకు వచ్చి సాయాన్ని అందించాయి . ఈ క్రమంలో మన్యం జిల్లా ఎస్.వి.కిషోర్ చంద్ర దేవ్ డిగ్రీ కళాశాల నుంచి 51,116/–రూ మరియు విజయనగరం మాన్సాస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ నుంచి 2,50,000/–రూ చెక్కులను ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయ రావు కు అందజేసి ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి పంపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సి.డి.సి. డీన్ ఆచార్య టి.వి.కృష్ణ మరియు ఆయా కళాశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

# వి..ఐ.పి భద్రత నిమిత్తం శారీరక దారుఢ్య పరీక్షల







**విశాఖ క్రైమ్ పెన్ పవర్ సెప్టెంబర్ 28:**రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు నగరంలోని వి.ఐ.పి భద్రత నిమిత్తం శారీరక దారుఢ్య పరీక్షలలో ఎంపికైన 51 మంది కానిస్టేబుళ్ల కు 17 పనిదినములు ఐ ఎస్.డబ్ల్యు వారిచే పీ ఎస్.ఓ.ఎస్. ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది.వి.ఐ.పి లకు భద్రతకు ముఖ్య ప్రాధాన్యం ఇవ్వడంతో పాటుగా, సరైన అర్హత, సామర్థ్యం కలిగిన వారికి పీఎస్ ఓ/గన్మెన్ లుగా అవకాశం ఇవ్వడం ప్రథమ ఉద్దేశంగా ఇచ్చిన ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం నందు సిపి గారు పాల్గొని, శిక్షణ తుది పరీక్షలలో బెస్ట్ ఇన్ పి.పి.టి, బెస్ట్ ఇన్ క్రోమ్ ,బెస్ట్ ఇన్ ఫైరింగ్, బెస్ట్ ఇన్ ఔట్ డోర్ మరియు బెస్ట్ ఆల్ రౌండర్ గా ఎంపికైన అభ్యర్థులకు షీల్డ్ లు అందజేశారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా సి.పి అభ్యర్థన మేరకు రాష్ట్ర ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ విభాగం నుండి అనుభజ్ఞులైన అధికారు లు నగరానికి విచ్చేసి తేదీ సెప్టెంబర్ 9 నుండి సెప్టెంబర్ 28 వరకూ 17 పనిదినములు పి.ఎస్.ఓ విధులు సమర్థవంతంగా నిర్వహించుటకు అవసరమగు పి.పి.టి, ఫైరింగ్ , వెపన్ హ్యాండ్లింగ్, బాంబ్ డిటెక్షన్ %ు% డిస్పోజింగ్, ఫుడ్ సేఫ్టీ, ఫైర్ సేఫ్టీ, ఎస్.ఐ.బి, డ్రోన్, ఫస్ట్ ఎయిడ్, అత్యవసర సమయాలలో వి.ఐ.పి భద్రత కోసం చాక చక్యముగా తీసుకోవలసిన చర్యలతో పాటుగా అనేక భద్రతా చర్యలపై తగు శిక్షణ ఇచ్చి, పరీక్షలు నిర్వహించి ఈ రోజు శిక్షణ ముగించడం జరిగినది.సి.పి మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ నుండి వచ్చి అభ్యర్థులకు శిక్షణ ఇచ్చిన అధికారులు, సిబ్బందికి తన ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు, 1996 ఐ.పి.ఎస్ బ్యాచ్ కు చెందిన నేను చాలా సందర్భాలలో వి.ఐ.పి పై దాడి చేసిన ఘటనలతో చాలా సార్లు పి.ఎస్.ఓ లు వారి వి.ఐ.పి లను కాపాడలేక పోయారనీ , అందుకే సరైన అర్హత, సామర్థ్యం కలిగిన వారికి పి ఎస్ ఓ/గన్మెన్ లుగా ఎంపిక చేశామని, తాను ఇచ్చిన నెంబరుకు 799509 5799 ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది నుండి పలు వినతులు రావడం తోనే, పి.ఎస్.ఓ విధులకు ఎంపిక చేయమని, అదికూడా తమరే స్వయంగా ఉండి నిర్వహిస్తేనే తమకు పారదర్శకంగా ఎంపిక ఉంటుదని వచ్చిన వినతుల పై తాను స్వయంగా శారీరకదారుఢ్య పరీక్షలను పరవేక్షించి , మిమ్మల్ని ఎంపిక చేసి %×ూఔ% స్టాండర్డ్స్ లో ఈ శిక్షణ ఇవ్వడం జరిగినదని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాజకీయ నాయకులకు భద్రత నిమిత్తం పంపడం జరుగుతుందని, తరువాత వరుసగా అధికారులకు పంపడం జరుగుతుంది అని తెలిపి అధికారులకు సంబంధిత ఆదేశాలు జారీచేశారు,శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు తమకు శిక్షణ ఉత్తమముగా ఇచ్చారు అనీ, వారు చెప్పిన మాటలు శ్రద్ధగా విని నైపుణ్యా లను పెంచుకున్నామని, ఐ ఎస్ డబ్ల్యు శిక్షణ మాకు కుటుంబానికి దగ్గరగా ఉంటూ నగరంలోనే ఉత్తమ శిక్షణ ఇప్పించి, పి.ఎస్.ఓ/గన్మెన్ లుగా అవకాశం ఇచ్చిన సిపి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో ఘనంగా





● గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు

**ఏ.యూ. పెన్ పవర్ సెప్టెంబర్ 28:**నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ గుర్రం జాషువా 129వ జయంతి సభ. ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య అప్పారావు మాట్లాడుతూ అధిక కావ్యాలు, ఖండ కావ్యాలు, నాటకాలు, నవలలు, 35 పైగా గ్రంధాలు రాసి తెలుగు సాహిత్యాన్నిసంపన్నం చేసిన చక్రవర్తి జాషువా అని అన్నారు అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కవిత్వం రాసి పేద వర్గాలు పక్షపాతి జాషువా అని అప్పారావు తెలియజేశారు. నిరుపేదగా పుట్టి విశ్వనాథుడుగా ఎరిగి అమృతమూర్తి జాషువా. సిద్ధాంతాల కోసం కలం పెట్టిన యోధుడు జాషువా అని ఆచార్య అప్పారావు అన్నారు. మొట్టమొదటిసారి వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యంలో అత్యంత శక్తివంతంగా దళితుల జీవితం గురించి గబ్బిలం కావ్యం లో రాసిన మహోన్నత మూర్తి జాషువా అని ఆచార్య అప్పారావు అన్నారు. దళితులను ఆత్మ గౌరవం నింపడానికి రాసిన గొప్పకావ్యం అభిమానుల్ని తాను అనుభవించిన అనుభవాన్ని అక్షరబద్ధం చేసిన గొప్ప కవి జాషువ అని జర్రా అప్పారావు అన్నారు. ఆచార్య వెలమల సిమ్మన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాషువా ఆకాశంలోని చుక్కలను చూడకుండా అట్టడుగున్న పేదలను నిరుపేదలను చూడగలిగిన నిబద్ధతగల సామాజిక శాస్త్రవేత్త జాషువా అని అన్నారు. జాషువా రచనల్లో సమతా, మమతా, మమకారం, ప్రేమ ,వాత్సల్యం, స్వేచ్ఛ, నీతి, దేశభక్తి ,విశ్వశాంతి, మానవతా మొదలైన అంశాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆచార్య వెలమల సిమ్మన్న అన్నారు. సమాజంలో పాతుకుపోయిన దురాచారాలను తీవ్రంగా జాషువా ఖండించారని తెలియజేశారు. వెలమల సిమ్మన్న జాషువా తన ప్రజ్ఞ పాటవాన్ని ప్రదర్శించి తెలుగు సాహిత్యంలో తనకంటూ ప్రత్యేకమైన విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకున్నారని ఆచార్య సిమ్మన్న అన్నారు. నవయుగ కవి చక్రవర్తి ,కవి కోకిల, కవి దిగ్గజ, కవితా శారద, విశ్వ కవి సామ్రాట్, మధుర శ్రీనాథ, కళాపూర్ణ పద్మభూషణ్ మొదలైన బిరుదులు జాషువాను వరించాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్నాతకోత్తర విద్యార్థులు పరిశోధకులు గుర్రం జాషువా కవిత గొప్పతనాన్ని గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈశ్వరమ్మ ,డాక్టర్ లావణ్య, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ రత్న శేఖర్, డా.వెంకటేశ్వర్లు,డాక్టర్ సీతారత్నం, డాక్టర్ గిరీష్ కుమార్ , డాక్టర్ ఎం దాసు, డాక్టర్ ఎం ప్రతాప్, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ కృష్ణవేణి,మరియు పరిశోధకులు స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం లా కళాశాలలో నేడు "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం








**ఏ. యూ. పెన్ పవర్ సెప్టెంబర్ 28:** ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయ రావు ముఖ్య అతిధిగా లా కళాశాలలో శనివారం "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఎప్పుడు మన చుట్టూ వుండే పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలి అనేవారని గుర్తు చేసారు . ఆయన స్ఫూర్తి తొనే ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు .మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే భాద్యత మనఅందరిపైనా ఉందని అన్నారు . ఈ సందర్భంగా లా కళాశాల ప్రాంగణం లో గల వ్యర్థాలను ఎన్.ఎస్.ఎస్.వాలింటిర్లుమరియులా కళాశాల విద్యార్థులతో కలసి రిజిస్ట్రార్ ఆచార్య ధనుంజయ రావు శుభ్రపరిచారు . ఈ కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.సీత మాణిక్యం , ఎన్.ఎస్.ఎస్.సమన్వయకర్త ఆచార్య ఎన్.హరనాద్ , డా.పల్లవి మరియు పలువురు ఆచార్యులు , పరిశోధకులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# వనిత మండలం వంతెన పరిశీలన





- త్వరలోనే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తాం
- గత ప్రభుత్వం వంతెన నిర్మాణంలో విఫలమైంది
- నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలసి వనిత మండలంలో పర్యటించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, సెప్టెంబర్ 28:** వంశధార నదీ తీర ప్రాంతీయుల దశాబ్దాలుగా నరసన్నపేట – శ్రీకాకుళం నియోజక వర్గాలను కలుపుతూ వంశధార నదిపై వంతెన నిర్మాణం నిరీక్షణగానే మిగిలిపోయిందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. పోలాకి మండలంలోని మబగాం వనిత మండలం వద్ద వంతెన నిర్మాణాన్ని శనివారం నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలసి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది గ్రామాలకు ఎంతో ఉపయోగమైన గార–వనిత మండలం వంతెన పనులు ఐదేళ్లుగా నిలిచిపోయాయని తెలిపారు. ఈ వంతెనను గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. పనుల విషయాన్ని పూర్తిగా మరిచిందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పోలాకి మండలంలోని వనితమండలం గ్రామం వద్ద వంశధార నదిపై వంతెన నిర్మాణానికి 2018లో టీడీపీ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన జరిగిందన్నారు. రూ.72 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించారని చెప్పారు. నదిలో 17 సిమెంట్ స్తంభాలు, నదికి ఇరువైపులా రెండు ఎబెట్‌మెంట్‌లు నిర్మించారని, కొద్దిగా స్లాబ్ పనులు కూడా చేశారని వివరించారు. ఏడాదిలో సుమారు 75 శాతం వరకు పనులు పూర్తయ్యాయని, అయితే, 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం మిగిలిన పనులను పూర్తి చేయడంలో విఫలమైందన్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో పనులను ఆపేశాడని ప్రజలకు వివరించారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా వంతెన పూర్తయితే సముద్ర తీర మండలాలు సంతబొమ్మాళి, పోలాకి, గార, శ్రీకాకుళం, ఎచ్చెర్ల మొదలైన ప్రాంతాలకు చెందిన వందలాది గ్రామాల వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల వారు జాతీయ రహదారి పైకి వెళ్లకుండా ఈ వంతెన మీదుగా ఇటు శ్రీకాకుళం, శ్రీకూర్మం, కళింగపట్నం, శాలిహుండాంతో పాటు అటువైపు నరసన్నపేట, శ్రీముఖలింగం, టెక్కలి, రాయవలస మొదలైన ప్రాంతా లకు వెళ్లేందుకు దగ్గరగా ఉంటుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కూట మి ప్రభుత్వం వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తుందని తెలిపారు. ఈయనతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దొరగూడలో నీటి కష్టాలు

- నీటి సమస్య పరిష్కారానికి పట్టించుకునే నాథులే కరువయ్యారు.
- దొరగూడ గ్రామస్తుల ఆవేదన.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 28.**గిరిజనుల త్రాగునీటి కష్టాలు అధికారులకు, నాయకులకు పట్టడం లేదు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన మారుమూల బూసిపుట్టు పంచాయతీ దొరగూడ గ్రామ గిరిజన మహిళలు త్రాగునీటి సేకరణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ బండరాల సందుల్లో తాగు నీటిని సేకరించి ఆ నీటిని త్రాగునీరుగా వినియోగించి అనారోగ్య బారిన పడుతున్నామని గ్రామ మహిళలు కోర్ర బిస్సు వంతల కేశ్రీ వంతల డోమిని పాంగి కొమల లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ.. గ్రామంలో 64 కుటుంబాలకుగాను సుమారు 200 మంది జనాభా కలిగి ఏళ్ల తరబడిగా జీవిస్తున్నామన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ రాజకీయ నాయకులు ఎన్నికల్లో ఓట్లు కోసమే గ్రామాల్లో వస్తారే తప్ప త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం పట్టించుకునే నాయకుడు గాని అధికారి గాని లేకపోవడం విచారకరమని వారు అన్నారు. త్రాగునీరు వనరులు గ్రామంలో లేకపోవడంతో వర్షాకాలంలో ఎండాకాలంలో త్రాగునీటి సేకరణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలియజేశారు. వర్షాకాలంలో పారె గేడ్డల బురద నీరుని త్రాగునీరుగా వినియోగిస్తున్నామని వేసవికాలంలో నీటి సేకరణ తీవ్ర కష్టంగా మారుతుందని మహిళలు విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధించిన అధికారులు స్పందించి దొర గూడ గ్రామంలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పి భాస్కరరావు వి గణపతి కే ధనుర్జై లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ లో కార్మికుల తొలగింపు.. 30న పాదయాత్రకు పిలుపు

**పెన్ పవర్, సెప్టెంబర్ 28.**నాలుగు వేల మంది కాంట్రాక్టు కార్మికుల గేట్‌పాస్‌లను వెనక్కి తీసుకోవాలంటూ హెచ్‌ఒడిలకు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇది తొలగింపు చర్యేనంటూ ఒక్కసారిగా పిడుగుపడిన మాదిరిగా ఉక్కు ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మికులు నిర్ఘాంతపోయారు. కేంద్రం ఆదేశాల ప్రకారం ఒక క్రమ పద్ధతిలో కార్మికుల తగ్గింపు ప్రక్రియను స్టీల్‌ప్లాంట్ వేగవంతం చేసింది. ఓ పక్క టీడీపీ కూటమి నేతలు, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ మొదలుకొని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రైవేటీకరణ జరగదని చెబుతున్న దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వ చర్యలున్నాయి.

జనరల్ షిఫ్టుల్లో ఉండే ఇంజనీరింగ్ ఇన్‌ఛార్జులు అందరితోనూ యాజమాన్యం సమావేశం నిర్వహించింది. 30శాతం కాంట్రాక్టు కార్మికులను తక్షణం విధుల నుంచి వెనక్కి పంపాలని ఆదేశించింది. వారి గేట్‌పాస్‌లను వెనక్కి తీసుకోవాలని ప్లాంట్‌లోని వివిధ విభాగాల్లోని కాంట్రాక్టర్లకు, సూపర్‌వైజర్లకు హుకుం జారీ చేసింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం తక్షణమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికులంతా తమ గేట్ పాస్‌లను ఇవ్వకూడదని నిర్ణయించినట్లు స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు వర్కర్స్ (సిఐటియు) నాయకులు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఓవైపు బ్లాస్ట్ ఫర్నేస్‌లు మూడింటిలో రెండింటిని మూసేసి ఉత్పత్తిని రోజుకు నాలుగు వేల టన్నులకు యాజమాన్యం దిగజార్చింది. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని నాగర్‌నార్ ప్లాంట్‌కు 500మందిని పంపించే ఏర్పాట్లను వేగవంతం చేసింది. తాజాగా కాంట్రాక్టు కార్మికులపై పడింది.

# స్వామీ.. చంద్రబాబు పాపాన్ని తొలగించు..

**తిరుపతి పెన్ పవర్, సెప్టెంబర్ 28.** తిరుమల పవిత్రతను, వేంకటేశ్వర స్వామి ప్రసాదం విశిష్టతను, స్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను ఏపీ సీఎం చంద్రబాబు రాజకీయ దుర్బుద్ధితో అపవిత్రం చేశారని, ఆయన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేపట్టాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు చంద్రబాబు పాపం ప్రక్షాళన పేరిట వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. తిరుమల లడ్డూ విశిష్టతను చంద్రబాబు దెబ్బతీస్తున్నారని వైఎస్సార్సీపీ నిరసనలు వ్యక్తం చేశారు. తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో మాజీ టీటీటీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్? రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష ప్రత్యేక పూజలు చేశారు.గుంటూరు ఈస్ట్ నియోజకవర్గంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆలయంలో పూజలు నిర్వహించారు. ఏలూరు జిల్లాలో చింతలపూడి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కామవరపుకోట వీరభద్రస్వామి ఆలయంలో చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు, మద్ది ఆంజనేయస్వామి గుడి మాజీ చైర్మన్ సరితారెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్, పార్టీ శ్రేణులు పూజలు నిర్వహించారు.

తూర్పుగోదావరి: చంద్రబాబు చేసిన పాపాలను ప్రక్షాళన చేయడానికి వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జిల్లాలో పలు ఆలయాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. రాజమండ్రిలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ పూజలు చేశారు. బొమ్మూరు ఆలయంలో మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. రాజానగరం ఆలయంలో వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పూజలు నిర్వహిస్తున్నారు. కోనసీమ తిరుమల వాడపల్లిలో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, వైఎస్సార్సీపీ శ్రేణులు పూజలు నిర్వహించారు.

చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించు : భూమన

చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ పూజలు నిర్వహించారు. అనంతరం భూమన కరుణాకర్? రెడ్డి మాట్లాడుతూ, తిరుమల పవిత్రతను చంద్రబాబు దెబ్బతీశారని నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు వాడారంటూ అపవాదు మూటగట్టారని మండిపడ్డారు. సాక్షాత్తు సీఎం హోదాలో ని వ్యక్తిపై తప్పుడు వాఖ్యలు చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ ను శ్రీవారి దర్శనానికి రాకుండా అడ్డుకున్నారని, రాజకీయ ప్రాబల్యం కోసం చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని భూమన కరుణాకర్ రెడ్డి ధ్వజమెత్తారు.

